www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 18 నవంబర్ 2023 పేజీలు : 10

## ధాన్యంలో తరుగు తీస్తే ఫిర్యాదు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్యాడీ క్లీనర్లు వినియోగించి ధాన్యాన్ని శుభ్రం చేయాలి
- ఎఫ్.సి.ఐ. నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అప్పన్నపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

## 16,000 ఇచ్చే బిఆర్ఎస్ కావాలా ..?

- పరకాలలో కోర్టును ఏర్పాటు చేస్తా..
- ధర్మారెడ్డిని గెలిపించండి... అభివృద్ధిని ఆశించండి...
- ముఖ్యమంత్రి కెసిఆర్..

# ధరణి తీసేసే కాంగ్రెస్ కావాలా...?

*తెలంగాణలో రైతులకు 16000 ఇచ్చే బిఆర్ఎస్ కావాలా...! ధరణి తీసేసే కాంగ్రెస్ కావాలా తెలుసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.* పరకాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు రావడంతోనే ఆగమాగం కావద్దని 30 వ తారీకు ఎన్నికలు, మూడో తారీఖున లెక్క తెలుస్తుందని, దాని తర్వాత అసలు కథ మొదలవుతుందని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో బిఆర్ఎస్ ఉందని రాష్ట్రంలో గెలిచే పార్టీ మన బిఆర్ఎస్ అని అన్నారు. అభ్యర్థుల గుణగణాలను అభ్యర్థుల వెనుకున్న పార్టీని దాని పరిస్థితిని చూసుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. రాజకీయాలు అన్నక రకరకాల పార్టీలు ఉంటాయని, ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజల కోసమని అన్నారు.

• హనుమకొండ/ పరకాల /అక్షరం న్యూస్

2లో





## హుస్నాబాద్ నియోజకవర్గంలో దూసుకుపోతున్న కారు

- విస్తృతమవుతున్న గెలుపు టాక్
- మౌత్ టూ మౌత్ టాక్ తో.. మరింత ఊపు





**హుస్నాబాద్/సిద్దిపేట్/(అక్షరం న్యూస్):** హుస్నాబాద్ లో కారు వాయువేగంతో దూసుకుపోతోంది. కారు స్పీడును తట్టుకోలేక కాంగ్రెస్ కుదేలవుతోంది. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా.. ఇతర పార్టీ ల గ్రాఫ్ రోజుకురోజుకు తగ్గుతోంది. బీ ఆర్ ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

**విస్తృతమైన "మౌత్" టాక్..**

హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ గెలుపు ఖాయమంటూ.. మౌత్ టూ మౌత్ టాక్ రోజురోజుకు విస్తృతమవుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కడ చుసిన గులాబీ గెలుపు వినిపిస్తోంది. ఏ ఇద్దరు కలిసినా... "అనుమానమే లేదు.. గులాబీ గెలవడం ఖాయం" అంటూ ఓటర్లు కుండ బద్దలుకొడుతున్నారు. అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో ఈ గెలుపు టాక్ నడుస్తోంది.

**గులాబీ టాక్ కు కారణమిదే!**

హుస్నాబాద్లో గులాబీ అభ్యర్థి గెలుపు టాక్ విస్తృతమవడానికి, నియోజకవర్గం నలుమూలలా.. టాక్ విస్తరించడానికి కారణాలను పలువురు విశ్లేషిస్తున్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కు ఉన్న మంచి పేరు, పదేళ్లుగా

మిగతా2 లో..

## సింగరేణి పరిరక్షణ కోసం సిఎం కెసిఆర్ కృషి

- మూడోసారి కెసిఆర్ ని సీఎంగా చేయాలి
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** సింగరేణి కార్మికుల సమస్యలను,డిమాండ్లను ఎప్పటి కప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారం చేస్తూ సింగరేణి పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఆర్జీ-1 పరిధిలోని ఓసిపి-5 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గని ఆవరణలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు.కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు సంక్షేమం చేకూరుతుందని అన్నారు.సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలను దేశ ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు ఏనాడు కూడా కార్మికుల పక్షాన ఆలోచన చేయలేదని వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు.ఆయా పార్టీలు కేవలం ఓట్ల కోసమే పరిమితమయ్యాయని ఎమ్మెల్యే చందర్ విమర్శించారు.ఓసిపి-4 బంద్ అవుతున్న తరుణంలో కార్మికులను ఇతరప్రాంతాలకు బదిలీ చేయకుండా ఉండటానికి ఫైవ్ ఇంక్లైన్ గనిని ఓసిపి-5గా మార్చడం జరిగిందని అన్నారు. కార్మికులంతా

మిగతా2 లో..

## 16,000 ఇచ్చే బిఆర్ఎస్ కావాలా ..?

# ధరణి తీసేసే కాంగ్రెస్ కావాలా...?

(మొదటి పేజీ తరువాయి)

అలాంటి బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాల ప్రవేశపెట్టిందని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళలు ప్రసవం తర్వాత 13000, మూడు కోట్ల మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వంది అని అన్నారు. పేద ప్రజలను ఆదుకునే కోసమే ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టామని పెన్షన్ 5000 పెంచుతామని అన్నారు. రైతు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని లక్ష్యం కోసం 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు పథకం, రైతు బీమా పథకం, రైతులకు వడ్ల కొనుగోలుకు మద్దతు ధర ఇస్తున్నామని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీతో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ ధోకా ఇచ్చిందని ,తర్వాత కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని ఉద్యమాలు చేస్తే తెలంగాణలో ఎంతోమంది ఉద్యమకారులు చనిపోతే మనకు తెలంగాణ వచ్చిందని అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు కేసీఆర్ కు పనిలేదు రైతుబంధు అవసరమా అనే మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీని మనం నమ్ముతామని ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని, 10 హెచ్ పీ మోటర్లు పెట్టుకోవాలని అనడం కాంగ్రెస్ కు రైతులపై ఎంత అవగాహన ఉందో అర్థం అయితుందని అన్నారు. కాంగ్రెస్ అధికారం వస్తే ధరణి తీసేసే బంగాళాఖాతంలో పడేస్తారని అంటున్నారని మల్ల దళారీ వ్యవస్థ వచ్చి రైతులు కష్టాలు పాలు అవుతారని అన్నారు. మనం పరకాలలో ఎమ్మెల్యేగా ధర్మారెడ్డిని గెలిపిస్తే పరకాలకు కోర్టును తీసుకువస్తామని, ధర్మారెడ్డి వ్యక్తిగత పనుల కోసం ఎప్పుడు నా దగ్గరికి రాలేదని, ప్రజా సంక్షేమం కోసం పరకాల అభివృద్ధి కోసం తాపత్రయపడే వ్యక్తి ధర్మారెడ్డిని గెలిపించాలని వేరే వాళ్ళు వస్తే ఆగమవుతారని అన్నారు. పరకాలలో ధర్మారెడ్డి గెలుపు ఖాయం అయిందని భారీ మెజార్టీ కోసమే మనం ప్రయత్నం చేయాలని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, గిరిజన శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ కోసం సిఎం కెసిఆర్ కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఒక తాటిపైకి వచ్చి రామగుండంలో గులాబీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమంకోసం గొప్ప ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో రాబోయే కాలంలో ప్రైవేటు మిషన్లను అడ్డుకొని కార్మికుల ఉనికిని కాపాడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో కార్మికుల సంఖ్యను కట్టడి చేయడం జరిగిందని అన్నారు. బిజెపి పార్టీ సింగరేణి ప్రైవేటీకరణను చేసేందుకు ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిలో కారుణ్య నియామకాల పేరుతో వారసత్వం ఉద్యోగాలను పునరుద్ధరించడంతో కార్మిక కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసిందని అన్నారు. మోడీ, బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ కోసం నిలబడితే మన ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంక్షేమ కోసం నిలబడతారని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని సంక్షేమ పాలన అందిస్తున్న కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి కార్మికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొనే పరిస్థితి ఉండేదని అందరికీ తెలుసన్నారు. జీతం తీసుకుని ఇంటికి వెళుతుంటే కాంగ్రెస్ పార్టీ గుండాలు దోచుకునేవారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం కావాలంటూ దొంగ మొక్కులతో మన దగ్గరకు వస్తున్నారని మీరందరూ కూడా తప్పకుండా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సింగరేణి క్వార్టర్లలో కార్మికులు త్రాగునీటితో ఇబ్బందులు పడుతుండటంతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన నీరు వచ్చే విధంగా చేశానని అన్నారు. అదేవిధంగా రామగుండం ప్రజానీకం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే రూ. 30 కోట్లతో ఐటి పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏనాడు కూడా కార్మికుల కష్టాలను పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో కురిసిన భారీ వర్షాలతో వరదల్లో కార్మికులు చిక్కుకుపోగా, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి వారినిరక్షించానన్నారు ప్రతి సందర్భంలోనూ కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. కార్మిక లోకానికి ఎల్లప్పుడు వెన్నుదన్నుగానిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల ప్రచారాలను నమ్మవద్దని వాటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ని సీఎంగా చేయాలన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బి. వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ గండ్ర దామోదర్ రావు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు జావిద్ పాషా, కనకం శ్యామ్సన్, మంద రమేష్, వడ్డేపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, జెవి రాజు, దేవ వెంకటేశం, ఇనుముల సత్యం, చెలుకలపల్లి శ్రీనివాస్, జిమ్మీ బాబు, నూనె శంకర్, సదానందం, మల్లారెడ్డి, నూతి తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, తోకల రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యంలో తరుగు తీస్తే ఫిర్యాదు చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-17 అక్షరం న్యూస్:** కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాణ్యమైన ధాన్యంలో తరుగు తీస్తే రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఎకరానికి ఎంత దిగుబడి వస్తుంది, ఏ రకం దాన్యం సాగు చేస్తున్నారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ప్యాడీ క్లీనర్లను ఉపయోగించి ధాన్యం శుభ్రం చేయాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నాణ్యమైన ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు ఎవరైనా తరుగు విధిస్తే వెంటనే కలెక్టరేట్ లో ఫిర్యాదు చేయాలని, మద్దతు ధర అంశంపై ఫిర్యాదులు ఉంటే 1967 లేదా 1800 425 00 333 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట అప్పన్నపేట ప్యాక్స్ కార్యదర్శి తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో దూసుకుపోతున్న కారు

(మొదటి పేజీ తరువాయి)



అందుబాటులో ఉంటూ పనిచేయడం, కార్యకర్తలను ఆదుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, లబ్ధిదారులు గులాబీ పార్టీకి అదనపు బలంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ పదేళ్ల నుండి అధికారంలో లేకపోవడం, ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై వ్యతిరేకత లేకపోవడం కూడా దీనికి కారణాలుగా విశ్లేషిస్తున్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ లోకి పొన్నం ప్రభాకర్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఇక్కడి కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది. స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే అల్గి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ని కాదని స్థానికేతరుడైన పొన్నం ప్రభాకర్ కు టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. ఐతే ప్రవీణ్ రెడ్డి వర్గం పొన్నం కు సహకరించడం లేదని, పైగా.. పొన్నం ఓటమికి కృషి చేస్తున్నారనే ప్రచారం కూడా బలంగా జరుగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి ఇంకా చాలా గ్రామాల్లో ప్రచారం చేయాల్సి ఉంది. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తల బలం నిర్మాణాత్మకంగా పనిచేస్తోంది. కాగా బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన ప్రచారంలో ఎక్కువగా పొన్నం ప్రభాకర్ నే టార్గెట్ చేస్తున్నారు. పొన్నం ఓట్లను బొమ్మ పెద్ద ఎత్తున చీల్చే అవకాశం ఉంది. ఇది కూడా.. గులాబీ పార్టీకి అడ్వాంటేజ్ కానుంది. పొన్నం కరీంనగర్ లో ఓటమి చెందాడని.. ఇక్కడ ఎందుకు పోటీ చేస్తున్నాడని, కరీంనగర్ లో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా? అంటూ.. పొన్నం పై బీ ఆర్ ఎస్ విమర్శల వర్షం కురిపిస్తోంది. పొన్నం అధికారంలో ఉన్నపుడు తన సామాజిక వర్గాన్ని ఎదగనీయలేదని, పట్టించుకోలేదని, ఇక్కడ అభివృద్ధికి కృషి చేయలేదనే ప్రచారం కూడా చేస్తోంది.

### ప్రచారం మరింత ఉధృతం చేయనున్న గులాబీ పార్టీ

ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నందున ఎన్నికల ప్రచారం మరింత ఉధృతం చేయాలని గులాబీ పార్టీ భావిస్తోంది. నిజానికి అందరికంటే... ముందు బీ ఆర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ కు టికెట్ ఖరారైంది. సి ఎం కేసీఆర్ మొదటి ఎన్నికల ప్రచార సభ హుస్నాబాద్ లోనే నిర్వహించగా.. పెద్ద ఎత్తున సక్సెస్ అయింది. దాదాపు 120 గ్రామాల్లో సతీష్ కుమార్ ప్రచారం పూర్తి చేసారు. అయన ప్రచారానికి జనం నుండి మంచి స్పందన లభిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ ల నుండి ప్రతి రోజు యువత, విద్యార్థులు, నాయకులు వచ్చి పెద్ద ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే బూత్ కమిటీలు పెద్ద ఎత్తున గ్రామాల్లో డోర్ టూ డోర్ ప్రచారం ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నాయి. ఇంటింటికి వెళ్లి లబ్దిదారులను పలకరించడంతో పాటు నియోజకవర్గంలో జరిగిన, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరిస్తున్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు ఇంద్రనీల్ వొడితల స్వయంగా పాల్గొంటుండగా.. మరోవైపు సతీష్ కుమార్ తండ్రి మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు గ్రామాల్లో సభలు నిర్వహిస్తూ... బీ ఆర్ ఎస్ ను గెలిపించాలని, సతీష్ కుమార్ కు ఓటు వేయాలని చెప్తున్నారు. కెప్టెన్ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. మరోవైపు మహిళా కమిటీలు కూడా ప్రచారం నిర్వహితున్నాయి. ఇంకోవైపు ప్రతిరోజూ చేరికలు, సామాజిక వర్గాల సమీకరణాలు గులాబీ స్పీడ్ ను మరింత పెంచుతున్నాయి. సోషల్ మీడియాలోనూ బీ ఆర్ ఎస్ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఏది ఏమైనా గెలుపు టాక్ తో.. కారు దూసుకుపోతుంది.

## భయాందోళన లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ

- సీఆర్పీఎఫ్ సబ్ డివిజన్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 17/అక్షరం న్యూస్:** భయాందోళనలు భయాలు లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు శుక్రవారం గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తెలంగాణలో జరుగు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలలో భయాలు భయాందోళనలు ఉండకుండా ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలని గోదావరిఖని పోలీసు సిఆర్పిఎఫ్ వారు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## ఎస్సీ ఎస్టి గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా నీరటి విష్ణు ప్రసాద్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్ / నవంబర్ 17:**ఎస్సీ ఎస్టీ సిరిసిల్ల జిల్లా గెజిటెడ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా నీరటి విష్ణు ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న నీరటి విష్ణు ప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం 540 అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గొంటి రవి, రాజన్నసిరి సిల్ల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం వారి సమస్యల అభివృద్ధి కొరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. తన పట్ల విశ్వాసం ఉంచి తనను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు బరగెల నారాయణకు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోంటీ రవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విష్ణు ప్రసాద్ ఎన్నిక పట్ల పలువురు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## బో'నమో' పోచమ్మ



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-16(అక్షరం న్యూస్):** ముస్తా బాద్ మండలం గూడెం గ్రామం లో పోచమ్మ తల్లి దేవి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవకార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెడ్డి కులస్తులు ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చేర్మెన్ యెల్ల గౌడ్ గ్రామ సర్పంచ్ సరితా శ్రీనివాస్,ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్,ఎంపీటీసీ బొప్పా శ్రీధర్, కొమ్ము బాలయ్య, అంజన్ రావు . ఆలయ నిర్మాణ దాత చిట్నేని విమల హనుమంతరావు, విద్యా రాణి, చలాన్ రావు, స్థలా దాతలు శేఖర్ అంజయ్య, ధనలక్ష్మి రైస్ మిల్ నిర్వాహకులు కోడం విష్ణు ఎఎంసీ మాజీ చైర్మన్ చిట్నేని ఆంజనేయరావు, , వాల రాజేశ్వరరావు,ఈడుగు రాళ్ళ సంతోష్,మల్లేశం రాజలింగం, ,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు, భాగాల బాలయ్య, బ్రహ్మాచారి, కొత్తపెల్లి శ్రీనివాస్, రుద్రోజు రమేష్, రవి, మనోజు, వెంకన్న, తిప్పవరం విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు





**- మనకు మంచి చేసిన సిఎం కేసీఆర్ కి అండగా నిలవాలి.**
**- అసాధ్యాన్ని సుసాధ్యం చేసి విలీన గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయతిగా ఏర్పాటు చేశా.**
**- లింగాపూర్ ఎస్సీ కాలనీకి ఆర్అండ్ఆర్ ఫ్యాకేజీ డబ్బులు అందేలా కృషి.**
**- పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వాదించండి.**
**- కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి.**
**- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 17/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మితే మన బతుకులుఅగం అవుతాయని,దొంగ మ్నెక్కులు మెక్కుతూ దొంగ మాటాలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మొద్దని మనకు మంచి చేసిన కేసీఆర్ కి అండగా ఉండాలని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శుక్రవారం అంతర్గాం మండలం లింగపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బీ.ఆర్.ఎస్ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ పేదల పాలిట దేవుడిగా నిలిచారని ఆయన అన్నారు.ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేనిపోని వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతాయని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు కార్పోరేషన్ లో విలీనమైనా లింగపూర్ ను తిరిగి గ్రామపంచాయతిని ఏర్పాటు చేయాలని గత ఎమ్మెల్యే దగ్గరకు గ్రామస్థులు వేల్లినా సందర్భంలో గ్రామ పంచాయతి తిరిగి ఏర్పాటు కావడం సాధ్యం కాదని గ్రామస్థులకు తెలిపారని కాగా తాము ఎమ్మెల్యే గా గెలిచిన త్వరాత ఆసాధ్యాన్ని సుసాధ్యం చేసామని సిఎం కేసీఆర్ కి విన్నవించి తిరిగి లింగాపూర్ ను గ్రామపంచాయతి ఏర్పాటు చేయించాను అన్నారు. లింగపూర్ ఎస్సీ కాలనీ వాసులకు ఆర్.అండ్ ఆర్ ప్యాకేజీ డబ్బులు మాంజూరు అయ్యేలా కృషి చేస్తమన్నారు.సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు.నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలల కు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోస పడ్డారని, వారిని నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నా సీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని,ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు,వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు.గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016 కు పెంచడం జరిగిందని,తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు. అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని,నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు.పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు'ప్రవేశపెట్టింది కేసీఆర్ రేనని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు.రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని,రేషన్ బియ్యం పై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద,మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు.అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు.సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు.5 లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు.అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్,ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు.నిర్ణయం తీసుకుంటుం దన్నారు ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు.లింగాపూర్ గ్రామానికి తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ సింపతి బాజ్జీ, 9 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి మధుసుధాన్ రావు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అముల నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ ఆర్శనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసీ ఇరికిల్ల పద్మ,శంకరయ్య మండల బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు తిరుపతి నాయక్,నాయకులు నిమ్మరాజుల సాగర్,ఆర్శనపల్లి రాజు,నిమ్మరాజుల రవి,కందుల సత్తయ్య,ఆముల సరన్,సాయిభూషన్, చంద్రమ్మెహన్,కన్నం మ్మెహన్,మల్లేశ్,అముల సరన్, తదితరులు పాల్గొన్నారు.





# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- సిరిసిల్ల పట్టణంలో కేంద్ర, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/17, నవంబర్ (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గీత నగర్, విద్యానగర్, అంబేద్కర్ నగర్, శాంతి నగర్,రాళ్లబావి, పెద్దబజార్, కొత్తబస్టాండ్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ నందు పోలీస్ అధికారులతో కలసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈ నెల 30వ తేదీన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకు నేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. మద్యం, నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వేళ సోషల్ మీడియా వేదికగా వర్గాల మధ్య ,వ్యక్తుల మధ్య అల్లర్లు సృష్టించే వారిపై,సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్ట్ లు పెట్టేవారిపై ప్రత్యేక నజర్ పెట్టాలని,అలా జరిగినట్లు అయితే పోస్ట్ చేసే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ లపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలన్నారు.

ఈ ఫ్లాగ్ మార్చ్ లో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ ఉపేందర్, ఎస్.ఐ లు, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే సామాజిక న్యాయం

**- కాంగ్రెస్, బిజెపిలు మాదిగలకు శాశ్వత శత్రువులు**

**- టి ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 17 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తోనే తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని టి ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ బిజెపి ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా మాదిగలను మోసం చేసిందని స్పష్టం చేశారు. మాదిగల అభివృద్ధి కోసం బి.ఆర్.ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. 28 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ బిజెపి ఓట్ల కోసం మాదిగలను వాడుకొని మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి మాదిగలకు శాశ్వత శత్రువులుగా మారారన్నారు. దేశంలో దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో దళితుల సంక్షేమానికి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు కోసం హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ కన్నా, జిల్లా యువసేన అధ్యక్షులు గంగారపు యశ్వంత్, అంబాల చక్రపాణి, మాడుగుల అశోక్, మొగిలి, సుంచు శ్యాంసుందర్, గడిపె ఐలయ్య, అంబాల రాజు, కండె చిరంజీవి, గొర్రె సదానందం, కొమ్ముల బాబు, సుంచు రమేష్, నల్లగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలి

**- తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 17 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మళ్లీ గెలిస్తే మద్యం మొబైల్ షాపులు తెరుస్తాడని, తెలంగాణ ప్రజలను మద్యానికి బానిసలు చేస్తాడని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కల్వకుంట్ల పాలన ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో అణిచివేతకు, వివక్షకు గురిచేసిందని అన్నారు. కల్వకుంట్ల పాలనను అంతమొందించాలని, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.4 లక్షల కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుంబం దోపిడీ చేసి, తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ధరణి అనే దుర్మార్గమైన వ్యవస్థతో భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కార్పొరేట్ సంస్థలను కల్వకుంట్ల కుటుంబ సభ్యులు స్వాధీనం చేసుకొని, నిరుపేదలకు విద్యను దూరం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అప్పు రూ.76 వేల కోట్లు ఉండగా, దానిని కల్వకుంట్ల కుటుంబం రూ.5 లక్షల 56 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను వేధింపులకు గురిచేసి అంచవేతకు గురి చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సొంత రాజ్యాంగ ఏర్పాటు చేసుకొని కల్వకుంట్ల కుటుంబం దారుణానికి దిగబడ్డారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి 20 సీట్లు కూడా రాకుండా ఓడించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 10 ఏళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను కల్వకుంట్ల కుటుంబం పీల్చి పిప్పి చేసిందన్నారు. రాష్ట్రంలో 122 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు. హుస్నాబాద్ స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, పక్కనే ఉన్న సిద్దిపేట ఎలా అభివృద్ధి చెందిందో చూడాలన్నారు. వరంగల్ కంటే సిద్దిపేట అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎందుకు వెనుకబడిందో సతీష్ కుమార్ చెప్పాలన్నా రు. కొలుగూరి రాజు, ఎదులాపురం తిరుపతి, ఆదరి రవి, మంగ రామచంద్రం, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, శంకర్, పాల్గొన్నారు.

## రాగట్లపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరంన్యూస్/ నవంబర్ :17** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రతి ఊర్లో బిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. నాయకులు కార్యకర్తలు తమకు కేటాయించిన ఊర్లలో తిరుగుతూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాగట్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కోరారు. ఎంపీటీసీ మల్లేశం, సర్పంచ్ సుజాత మహేందర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మందటి రాము, సీనియర్ నాయకులు మందాటి సతీష్, మందాటి మల్లేష్, నాగం మల్లేష్, యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, వార్డు మెంబర్లు మంద నాగరాజు, దాసరి రవి, నాయకులు నాగం కొమురయ్య, జీవన్, దాసరి శ్రీశైలం, దాసరి రమేష్, నర్సింలు, మందాటి నాగరాజు, చెరుకు నవీన్, బాలమల్లు, వేణు, రజనీకాంత్ పాల్గొన్నారు.

## గడప గడప కాంగ్రెస్ ప్రచార హెూరు



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-17(అక్షరం న్యూస్):** విపక్షాల ప్రచార జోరుపెంచాయి - అధికార పక్షంపై విమర్శల తూటాలు పేల్చుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కేకే మహేందర్ రెడ్డి ని గెలిపించాలని గడప గడపకు కాంగ్రెస్? ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టే పథకాల గురించి వివరించారు. బీఆర్ఎస్ వైఫల్యాల గురించి ప్రజలకు తెలియజేశారు.అక్రమంగా సంపాదించిన డబ్బుతో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు వస్తుందన్నారు. ప్రజలు గమనించాలన్నారు గెలుపు పై నమ్మకం లేక ఇతర పార్టీలకు చెందిన వారికి తాయిలాలు ఇచ్చుకుంటు పార్టీ లో చేర్చుకుంటున్నారు అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రచారం చేస్తే ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పరిపోతున్నారని ఎద్దేవా చేశారు.ముస్తా బాద్ లో సరయిన నాయకులు లేక పక్క గ్రామాల వారు పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రజలందరు స్థానికుడు యినా కేకే మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బుర్ర రాములు గౌడ్,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఒరుగంటి తిరుపతి,అగుళ్ల రాజేశం,బాను,తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మద్యం సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు



**పెద్దపల్లి జిల్లా నవంబర్ 17 అక్షరం న్యూస్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని దావత్ వైన్స్ ను ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. మద్యం షాపుకు కేటాయించిన మద్యం స్టాక్,ప్రతి రోజు చేసిన మద్యం విక్రయం వివరాలను పకడ్బందీగా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మహిపాల్ రెడ్డి .ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మద్యం స్టాక్ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని,బెల్ట్ షాపులకు,వివిధ రాజకీయ పక్షాలకు బల్క్ గా మద్యం సరఫరా ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదని,అక్రమంగా మద్యం సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.మద్యం స్టాకును నిర్దేశించిన గోడౌన్ లలో మినహాయించి,మిగిలిన చోట డంప్ చేయరాదని,నిబంధనలను తప్పకుండా పాటించాలని,లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సూపర్డెంట్ పేర్కొన్నారు. అనంతరం అక్రమ మద్యం తరలింపులపై వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ తనిఖీలో సుల్తానాబాద్ ఎక్సైజ్ శాఖ సిఐ ఆనంద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో గాయత్రి విద్యార్థులకు పతకాలు




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 17 అక్షరం న్యూస్:** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 8వ సిఎస్ఆర్ఐ కప్ 2023 అండర్ 13లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కు చెందిన జి.హర్షిత 8వ తరగతి, కె. గౌతమ్ 5వ, ఎం.కేశవ్ 4వ లు గోల్డ్ మెడల్స్, పి.ఆశ్విత్ 6వ, బి. మనీష్ 4వ, ఆర్. దివిజ 5వ, కె హర్షిత లు సిల్వర్ మెడల్స్ మరియుపి.గౌతమ్,శ్రీవిద్య, నాగవర్ధన్, శైత్రిక,మన్విత్,నవనీత్,సహానాలు కాంస్య పతకాలు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకి ఆత్మ రక్షణ ఎలా చేసుకోవాలనే విషయం పట్ల అవగాహన కల్పించాలనే ఆలోచనతో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు అనంతరం పతకాలను సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ రామస్వామి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నవీన్ పాల్గొన్నారు.

## గడపగడపకు బిజెపి ప్రచారం..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీతల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలోజనసేన బలపరిచినభారతీయ జనతా పార్టీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని తల్లాడ మండలంలో పలు గ్రామాలలో నారాయణపురం అంబేద్కర్ నగర్ తల్లాడ గ్రామాలలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాజాపగుర్తు కమలం గుర్తుకు ఓటు వేసి జనసేన బలపరిచిన బిజెపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు ని గెలిపించాలని భాజపాతోనే అభివృద్ధి సమన్యాయం జరుగుతుందని తెలియజేస్తూ ఓటర్లను కలుస్తూ బిజెపిని ఆదరించాలని బిజెపిని గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యువమోర్చా నాయకులు ఎల్లంకి సుధాకర్, గాదె కృష్ణారావు, చౌడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణ మండపంలో రక్తదానం శిబిరం..

- రక్తదానం చేయండి...ప్రాణదాతలు కాండీ ..




**ఖమ్మం/ వైరా నవంబర్ 17 (అక్షరంన్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్త పిల్లల సహాయం కోసం ఈ రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వైరాలోని వాసవి కళ్యాణ మండపం నందు "రక్తదానం శిబిరం" ఏర్పాటు చేశారు. రక్త దాతలు స్పందించి రక్త దానం చేయాలని, ఇతరులు కూడా రక్త దానం చేసేలా ప్రోత్సహించాలని, తలసేమియా బాధిత పిల్లలకు సహకారాన్ని అందించాలని, ప్రస్తుత ఎన్నికల సమయంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్న తలసేమియా పిల్లలకు సహాయం చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత విజ్ఞప్తి చేశారు. వివరాల కొరకు సంప్రదించాల్సిన సెల్ నెంబర్ : 8309633034.

# ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పాఠశాల ఫ్లోరింగ్ పనులు త్వరగా చేపట్టాలి
- బంధంపల్లిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-17 అక్షరం న్యూస్:** విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి మండలంలోని బంధంపల్లిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా బందంపల్లి పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ ప్రతిపాదించిన కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ మరమత్తు పనులు , టాయిలెట్ నిర్మాణ పనులు, రన్నింగ్ వాటర్ పనులు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి విద్య సబ్జెక్ట్ సంభందిత అంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వారి ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రతిరోజు వచ్చి ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, నిర్దేశించుకున్న ఆశయాలను సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఫ్లోరింగ్ మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్‌లతో ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సకాలంలో వైద్యులు విధులకు హాజరు కావాలి
- ఆసుపత్రి సిబ్బంది బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయాలి
- ఆప్తామాలజి ఆపరేషన్ థియేటర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- మాతా, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -17 అక్షరం న్యూస్:** వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లతో, వారి సహాయకులతో ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఉన్న వివిధ బ్లాక్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పేషెంట్ లతో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లు, వారి సహాయకులతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలని, వారితో ఓపికగా వ్యవహరించాలని , మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఆసుపత్రికి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ఉదయం 9 గంటల వరకు ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం కావాలని, ఆసుపత్రి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో మొదటి కాన్పు జరిగే మహిళలకు సాధారణ ప్రసవం జరిగే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో మాత్రమే మొదటి కాన్పులో సిజేరియన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పెండింగ్ లో ఉన్న ఆప్తమాలజీ ఆపరేషన్ థియేటర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టి.ఎస్.ఈ.ఎం.డి.సి ఈఈ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఫార్మసీ స్టోర్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అంచనాలు తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-17(అక్షరం న్యూస్):** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల జిల్లా లో పకడ్బంది భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం రోజున ముస్తా బాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు అయిన గూడెం,నామపూర్, ముస్తా బాద్, పోతుగల్,బదనకల్ గ్రామాలను సందర్శించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవవులసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునెల తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు.పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలనిఅవగాహన ంచాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు.ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని,ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం ముస్తా బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బధనకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, ఎస్.ఐ శేఖర్ రెడ్డి ఉన్నారు..

# సిపిఐ ఎంఎల్ ప్రజాపద అభ్యర్థి లాజర్‌ని గెలిపించండి..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా..... భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ బీరెల్లి లాజర్ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి సత్తుపల్లి నియోజకవర్గంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా అభ్యర్థిగా బీరెల్లి లాజర్ పోటీ చేస్తున్నాడు పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన లాజర్ పిడిఎస్ యు విద్యార్థి సంఘంలో నియోజకవర్గంలో జరిగిన భూ పోరాటాల్లో ప్రముఖ పాత్ర పోషించాడు. నీళ్లు. నిధులు. నియమకాల కోసం సాగిన పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు పోరాటాలు చేశాయి సిపిఐ ఎంఎల్ జేఏసీలో ప్రధాన భాగస్వామ్య ముఖ్యపాత్ర పోషించింది ఇది అందరికి తెలిసిన విషయమే ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమానికి పునాది వేసింది సిపిఐ ఎంఎల్ ప్రజాపంద అని గర్వంగా చెప్పవచ్చు. 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదు తెలంగాణ ప్రజలను మోసం చేసింది దళితులకు మూడెకరాలు డబల్ బెడ్ రూములు రైతు రుణమాఫీలు చేస్తామన్న వాగ్దానములు తొక్కింది ఒక డీఎస్సీ కూడా ప్రకటించలేదు నోటిఫికేషన్ రద్దు చేసింది టి పి పి ఎస్సీ లాంటి పరీక్షలను కూడా నిర్వహించలేక నిరుద్యోగ యువతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి నెట్టింది రాష్ట్రంలో కనీసం పౌర ప్రజాస్వామ్య హక్కులు కూడా లేకుండా పాలకొనసాగింది ప్రధానంగా ఆర్టీసీ అంగనవాడి పంచాయతీ వర్కర్స్



ఏఎన్ఎంలు న్యాయమైన సమలపట్ల పాసవికంగా మద్దతు ఇచ్చింది బిజెపికి బీటింగా వ్యవహరిస్తూ కేంద్రంలో ప్రజావ్యతిరేక చట్టాలకు సానుకూలంగా ఎవరు ఇస్తుంది. మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణలో అప్పులు గొప్పగా మార్చింది కాలేశ్వరం లాంటి పనికిరాని ప్రాజెక్టు పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించింది. మా పార్టీ పోరాట ఫలితంగానే గిరిజనులకు పోడు పట్టాలు వచ్చాయి గిరిజన ఇతరుల పట్టాల కోసం ఇంకా పోరాటం చేయాల్సి ఉంది అందుకనే ప్రజల కోసం కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఓటు వేసి గెలిపించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పటాన్, నాగులు మీరా, నాగేశ్వరరావు, హుస్సేన్, శీను, రాము, కృష్ణ, వెంకన్న, పాషా పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనకు పార్లమెంటులో పోరాడుతాం...ఎంపీ రవిచంద్ర

- మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంలో బీఆర్ఎస్, కేసీఆర్ కృషి ప్రశంసనీయం.. ఎంపీ రవిచంద్ర
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం,దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడం తథ్యం..ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 17 అక్షరంన్యూస్):**అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనకు బీఆర్ఎస్ పార్లమెంటులో పోరాడుతుందని, మహిళా బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ప్రశంసనీయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన 10 రోజుల్లోనే మహిళలు,బీసీలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు దిగి అన్ని రాజకీయ పక్షాల మద్దతును కూడగట్టారని వివరించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం మహానేత కేసీఆర్ మార్గదర్శనంలో పోరాడుతామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం, కేసీఆర్ తిరిగి సీఎం అయ్యి,ఆ తర్వాత దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. మున్నూరుకాపులందరం కూడా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల శ్రీనివాసరావు, తాడేపల్లి రవి,మద్దాల నాగేశ్వరరావు, జ్యోతి దర్గయ్య,సుంకర రామారావు, బొల్లేపల్లి నాగరాజు,అంచె కృష్ణ, భీమా శ్రీధర్, చిన్నంశెట్టి రాంబాబు,భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.

# కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి

**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్,17, (అక్షరం న్యూస్ ):** ఎన్నికల సమయంలో అభ్యర్థి చేయాల్సిన ప్రచారం మేము చేయాల్సిన పరిస్థితి నెలకొందని కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తి దాడి జరగడం బాధాకరమన్నారు.త్వరలోనే పూర్తిస్థాయిలో కోల్కొని ప్రభాకర్ రెడ్డి మన ముందుకు వస్తారని వెల్లడించారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని రామక్కపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు రోడ్ షో నిర్వహించారు.ఇంటింటి ప్రచారంలో కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత , జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ పాల్గొన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామీణ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తో పాటు పేద ప్రజల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని వెల్లడించారు.అనంతరం మోతుకూ వెంకట్ అలియాస్ నవీన్ పార్టీలో చేరారు.ఈ



కార్యక్రమంలో దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి జడ్పిటిసి కర్తలు రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఏళ్ళు రవీందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చింతల పద్మ ప్రభాకర్ గ్రామ ఎంపీటీసీ సంగెపు శోభా స్వామి,ఉపసర్పంచ్ రంగు లక్ష్మి రాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదగిరి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మాక్బుల్ హుస్సేన్, మాజీ అధ్యక్షులు దొంతగౌని శ్రీధర్, పొన్నాల శ్రీనివాస్ పొన్నాల అంజయ్య, గ్రామ బూత్ అధ్యక్షులు అలుమాల రాజం,బిట్ల యాదగిరి,గ్రామ పార్టీ కార్యవర్గ సభ్యులు,మాజీ సర్పంచ్ రాచకట్ల మైసరాజ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణ ప్రభు,పలువురు వార్డు మెంబర్లు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరా లో విద్యుత్ అంతరాయం...

**ఖమ్మం/ వైరా నవంబర్ 17 (అక్షరంన్యూస్):** వైరా పట్టణం లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ మరమ్మత్తులు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపియేడం జరుగుతుంది ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆకుల గాంధీని కలిసిన సీపీఎం అభ్యర్థి శ్రీకాంత్



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగర ప్రముఖులు ఆకుల గాంధీ ని సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి సీపీఎం పార్టీకి, తనకు ఓట్లు వేయాలని ఆయన అభ్యర్థించాడు.ఖమ్మం స్థానిక బురహన్ పురంలో ఆకుల గాంధీ నివాసానికి సీపీఎం అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ తో పాటు వెళ్లి కలిసి సీపీఎం పార్టీకి తనకు మద్దతు తెలిపాలను ఓట్లు వేయాలని సీపీఎం అభ్యర్థి యర్రా. శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా యర్రా. శ్రీకాంత్ మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుండి విద్యార్థి, యువజన్ సమస్యలతో పాటు కార్మిక ఉద్యమ నేతగా అనేక ప్రజా సమస్యలపై పనిచేశాననీ, ఖమ్మంలో నీతిగా నిజాయితీగా సీపీఎం పార్టీ పరిపాలించిందనీ ఆయన తెలిపారు. తనకు ఓట్లు వేసి గెలిపించాలని, మద్దతు తెలపాలని ఆయన అభ్యర్ధించాడు. సీపీఎం అభ్యర్థి యర్రా.. శ్రీకాంత్ కి ప్రముఖులు ఆకుల. గాంధీ సంపూర్ణ మద్దతు.సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ కి నగర ప్రముఖులు ఆకుల.గాంధీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల గాంధీ తన నివాసానికి వచ్చి మద్దతు అడిగిన యర్రా.శ్రీకాంత్ తో మాట్లాడుతు నా సంపూర్ణ మద్దతు తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు యాకయ్య, చింతల రమేష్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయాలని అధికారుల ఆదేశించిన..జిల్లా కలెక్టర్



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఖమ్మం నగరంలోని నయాబజార్ ఉన్నత పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ లోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, తల్లంపాడు లోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, పాలేరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో టాయిలెట్స్ రన్నింగ్ వాటర్ తో, ర్యా%శీ%ప్, విద్యుత్ సదుపాయం లైట్లు, ఫ్యాన్స్ తదితర అన్ని వసతులు ఉండాలన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల ఉన్నట్లు, పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఉన్నట్లు, పోలింగ్ తేదీతో సహా ఓటర్లకు అవగాహన కలిగేలా ఏర్పాటు చేయాలన్నారు. పెయింటింగ్, మైనర్ పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్ర లే అవుట్ ను బట్టి, ఓటింగ్ కంపార్టుమెంట్, సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ కంపార్టుమెంట్ వద్ద గల కిటికీలు మూసివేయించాలని ఆయన తెలిపారు. పనులు యుద్దప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా ప్రచారం



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా తల్లాడ మండలం నారాయణపురం ఎస్టీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి మట్టా రాగమయి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కంచపోగు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గొడుగునూరి లచ్చిరెడ్డి, గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది..

**- మాలోత్ రాందాస్ నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించండి**



**ఖమ్మం/ వైరా నవం బర్ 17 (అక్షరం న్యూస్):** కారేపల్లి మండలంలోని తండా లు గ్రామాలలో పరిధి లోని మాలోత్ రాందా స్ నాయక్ ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి రాందా స్ నాయకను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలిపించాలని, వైరా ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీఅభిమానులు పాల్గొన్నారు.

## కమలరాజును మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలి: నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజ్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం రాత్రి బోనకల్ మండలం రావినూతల గ్రామంలో నిర్వహించిన రోడ్డు షోలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని, ఎన్నికల ప్రచారం చేశారు. కమలరాజును మంచి మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో అభ్యర్థి లింగాల కమలరాజ్ , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం..

**- సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ విజయాన్ని ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన...**

**- గ్రామ గ్రామాన మట్టా రాగమయి దయానంద్ కి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రజలు..**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ విజయాన్ని ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. అడుగడుగునా పూలతో హారతి ఇస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు యువకులు..జై కాంగ్రెస్ జై మట్టా రాగమయి దయానంద్ అంటూ నినాదాలతో గ్రామాలలో మారుమోగాయి...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని˘ల్లి నియోజకవర్గం అభ్యర్థిని మట్టా రాగమయి అన్నారు. . తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం, తెలగవరం, గొల్లగూడెం, కిష్టాపురం, పాత పినపాక, కేశవాపురం పలు గ్రామాలలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్ట రాగమయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వంద రోజుల్లో అమలు చేసే గ్యారెంటీ పథకాలను ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయటం లో విఫలమయ్యారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దూడేంటి వీరారెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సర్పంచ్ లు పొట్టేటి సంధ్యారాణి, కొమ్మినేని విద్యాసాగర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, గొడుగునూరి లచ్చిరెడ్డి, పొట్టేటి బ్రహ్మారెడ్డి, ఎర్రి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని పెంచుతా!

**-సిపిఐ పోరాట ఫలితంగా గౌరవెల్లి ప్రాజెక్టు ను నిర్మించి, నియోజక వర్గ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ**

**-పేదల ఇళ్ల కోసం పోరాడింది సిపిఐ పార్టీ, పేదలకు ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.**

**-సిపిఐ జనరల్ బాడీ సమావేశం లో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 18 (అక్షరం న్యూస్):** సిపిఐ పార్టీ, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ల పోరాట ఫలితంగా, అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కేజేఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో పొన్నం పాల్గొని మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రసందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం లో పర్యటించినప్పుడు రైతాంగానికి సాగునీరు అందించేందుకు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో తాను ఎంపీగా, ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నపుడు ప్రాజెక్టు పనులు 70 శాతం పూర్తి చేస్తే 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. ఇందుర్తి మాజీ ఎమ్మెల్యేలు బొప్పరాజు లక్ష్మీ కాంతారావు, బొమ్మ వెంకన్న, చాడ వెంకట్ రెడ్డి లు ఈ ప్రాంత ప్రజల సమస్యలపై పోరాటం చేశారని అన్నారు. గత పాలకుల హయాం లో, తాను ఎంపిగా ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్ప, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అని పొన్నం అన్నారు. ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షుడిగా 25 ఏళ్ల క్రితం విద్యార్థి సంఘాలతో జెఎసి ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. మీ బిడ్డగా ఎంపిగా తెలంగాణ రాష్టం కోసం పోరాడానని, అవకాశం ఇస్తే నియోజక అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించమనీ కోరుతూ, అసెంబ్లి లో హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని పెంచుతానని అన్నారు. పొన్నం తో పాటుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తో పాటుగా సిపిఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరికొయ్యలను కాల్చితే ముప్పు...





**- మండల వ్యవసాయ విస్తరణ అధికారి సబిహ**

**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 18 (అక్షరం న్యూస్):** రైతులు యాసంగి సాగుకు సిద్దమవుతున్నారు.వానాకాలం సాగుకు సంబందించిన వరికోయ్యలను ఎక్కడికక్కడే పొలంలోనే కాల్చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి సబిహా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు వరికోయ్యలను కాల్చడం ద్వారా వాతావరణంలో కాలుష్యం, భూసారంతో పాటు దిగుబడి తగ్గుతుందని,ఇలా చేయడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోయి భూమిలో ఉండే సహజసిద్ధమైన నత్రజని, ఫాస్పరస్ పోషకాలు తగ్గి పంట దిగుబడిపై ప్రభావం పడుతుందని పంటకు ఖనిజలవణాలు దెబ్బతిని ముఖ్యంగా వరిపంటకు మేలు చేసే మిత్రపురుగులు మరణి స్తాయనీ అన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి వరికోయ్యలను పొలంలోనే కలియదున్నడంతో సేంద్రియ ఎరువుగా మారి సేంద్రియకర్భన పెరిగి పంట మంచి దిగుబడి వస్తుందని దున్నే ముందు తప్పకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడితే కొయ్యలు త్వరగా కుళ్లిపోయి ఎరువుగా మారి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- పెద్దపల్లి పట్టణం మండలలా నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లోకి వలసలు**

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 17 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీని నమ్మలేక కౌన్సిలర్లు ప్రజలు నాయకులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు పెద్దపల్లి పట్టణం పెద్దపల్లి మండలం నుండి గురువారం రోజున పెద్ద ఎత్తున విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుంది అని స్పష్టం చేశారు ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో రూ.500 కే వంటగ్యాస్ సిలిండర్ ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి హామీలను ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు పేద ప్రజల సంక్షేమం పట్ల ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలను గుర్తించి 15 వేల అంత్యోదయ రేషన్ కార్డులను అందజేసి 35 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు ఇప్పుడున్న ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక అంత్యోదయ రేషన్ కార్డులు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు అర్హులైన వారిని గుర్తించి కుటుంబంలో ఒకరికైనా పెన్షన్ అందించిన పాపాన పోలేదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు బీసీలకు లక్ష సాయం అని ప్రకటించిన ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఆన్లైన్లో సర్వర్ డౌన్ అని చెప్పి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పారని అన్నారు నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ ఫోర్ నోటిఫికేషన్లు ప్రకటించిన ప్రభుత్వం లీకేజీల పేరుతో వాటిని రద్దుచేసి నిరుద్యోగులను గోసపెడుతోందని తీవ్రంగా మండిపడ్డారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరికిళ్ల లక్ష్మయ్య సర్పంచ్ రంగపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తోట కిరణ్ గ్రామ శాఖ అధ్యక్షులు భోజన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరావేనా రంజిత్ యూత్ అధ్యక్షులు పెద్దపల్లి పట్టణానికి చెందిన డా కోనేటి రవి తేజ కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జ%శీ%పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లూరి సాగర్ మూల రమేష్ మామిడి సాగర్ సిరికొండ సృజేందర్ పుల్లూరి శ్యామ్ సిరికొండ కార్తీక్ పుల్లూరి కుమార్ పుల్లూరి సుధాకర్ సిరికొండ బబ్బులు సిరికొండ సురేష్ మరియు పెద్దపల్లి పట్టణానికి రంగంపల్లి 10 వ వార్డుకీ చెందిన పార్టీ నాయకులు పెద్దపల్లి పట్టణ లోకల్ హమాలీ సంఘం నాయకులు సోదరులు పెద్దపల్లి పట్టణం 32 వ వార్డు తిలక్ నగర్ కి చెందిన తిలక్ యూత్ సోదరులు తీర్రి రాజేందర్ భూషణవేని త్రినేష్ భరత్ చరణ్ రమేష్ అనుదిప్ అఖిల్ నవీన్, ప్రదీప్ త్రినేష్ నిశాంత్, అంజిత్ అఖిల్ సూర్య సమంత్ శేషి సాయితేజ వెంకటేష్ పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరామణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదలకు అధికారులు హామీ...

**- సాగర్ జలాలు విడుదల కోసం రైతు ఉద్యమం తాత్కాలికంగా (విరమణ) వాయిదా..**



**ఖమ్మం/ వైరా నవంబర్ 17 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదల చేసి ఆయకట్టు పరిధిలో ఇరవై వేల ఎకరాల్లో పంటలు కాపాడాలి అని శనివారం వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద రైతులు మహా ధర్నా 20 నుంచి రైతు దీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. శుక్రవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30 వైరా లో స్థానిక అధికారులకు, అక్టోబర్ 31 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించి ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి అని వినతిప్రతాలు అందజేయడం, నవంబర్ 16 వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద రైతులు ఎండిపోతున్న వరి దుబ్బులతో నిరసన వ్యక్తం చేయడం తో పాటు శనివారం నుంచి రైతులు దశల వారీగా ఉద్యమం కు పిలుపు ఇవ్వడం తో ఇరిగేషన్ ఉన్నత అధికారులు స్పందించి వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ కు ఉపయోగించిన నీటి కి ప్రత్యామ్నాయం గా సాగర్ జలాలు విడుదల కు నిర్ణయం చేయడం తో శనివారం రైతులు మహా ధర్నా, సోమవారం నుంచి జరిగే రైతు నిరవధిక దీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలిపారు, ఎన్నికల అనంతరం మిషన్ భగీరథ కోసం 14 అడుగులు నీరు నిల్వ ఉండాలనే నిబంధన రద్దు కోసం రైతు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు, సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో, ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభంజనమే...

**- ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పక్షంగా డిఫరెంట్ ఫలితాలు...**

**- గేటు దాటరన్న వారికి ఫలితాలే సమాధానం..**

**- వారు సోషల్ మీడియాను నమ్ముంటే మేము ప్రజల్ని నమ్ముకున్నాం..**

**- మాయ మోసపు మాటలు చెప్పే వారికి ఓట్లతోనే బుద్ధి చెప్పాలి..**

**- అంతా మా వైపే.. గెలిచేది మేమే.. వచ్చేది బీఆర్ఎస్సే..సీఎం అయ్యేది కేసీఆరే..**

**- మీడియాతో ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ..**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభంజనం

బాగుంది.. అన్ని స్థానాల్లో మా పార్టీ అభ్యర్థులు బ్రహ్మా%శీ%డమైన మెజార్టీతో గెలవబోతున్నారు... ఎవరైతే ఖమ్మం జిల్లా నుంచి అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనని అన్నారో అటువంటి వారికి బీఆర్ఎస్ ఫలితాలే సమాధానం చెబుతాయని పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియాకి స్పష్టం చేశారు. మాయ మోసపు మాటలతో గెలవాలనే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా బీఆర్ ఎస్ ప్రభంజనం కొనసాగుతుందని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఊహించని రీతిలో బీఆర్ఎస్ పక్షంగా డిఫరెంట్ ఫలితాలు రాబోతున్నాయని, ఇందులో డౌటే లేదన్నారు. ఎక్కడ చూసినా బీఆర్ఎస్ గెలుపు మాటే వినిపిస్తుందన్నారు. ఐదేళ్లు కనిపించకుండా పోయి ఇప్పుడొచ్చి గెలుస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని, వారి కుట్రలను ప్రజలే తిప్పి కొట్టి, బీఆర్ఎస్ కు పట్టం గడతారని అన్నారు. వారు సోషల్ మీడియా ను నమ్ముకుంటే మేము ప్రజలను నమ్ముకున్నామని చెప్పారు. పదేళ్లు కేసీఆర్ నేతృత్వంలో జరిగిన బ్రహ్మా%శీ%డమైన నెంబర్ వన్ అభివృద్ధి, సంక్షేమ ఫలాలే బీఆర్ఎస్ గెలుపు సోపానాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు మావైపే ఉన్నారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత...

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు. తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ప్రజల సహకరించాలని కోరారు.

## ఎన్నికల్లో వినూత్న ప్రచారం





**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-17(అక్షరం న్యూస్):** ఎన్నికల ప్రచారం లో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహిస్తారు.కానీ అనుకోని విధంగా కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ముస్తా బాద్ మండలం లోని అవునూరి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న క్రమంలో గ్రామంలో ప్రచారం చేస్తున్న బీజేపీ మండల కార్యదర్శి సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారం వద్దకు వెళ్లి ఒకసారి అవకాశం ఇవ్వండి అని,కేకే ఓట్లు అభ్యర్థించారు.అనంతరం సమీప హెూటల్ లో ప్రచారం చేస్తున్న స్థానిక బీ ఆర్ ఎస్ నేతలను కార్యకర్తలను కలిసారు.స్థానికున్ని ఈ ఒక్క సారి అవకాశం కల్పించాలని,హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఎన్నికల ప్రత్యర్థి బరిలో నిలిచిన కార్యకర్తల ను కలిసి ఓట్లు అభ్యర్థించడంతో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు అయోమయానికి లోనైరు.

## మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న కేటీఆర్‌కు ఈ ఎన్నికలతో బుద్ధి చెప్తాం: గొడుగు సంజీవ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 17 (అక్షరం న్యూస్):** వీర్నపల్లి మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల బలపరిచిన స్వాతంత్ర అభ్యర్థి లైవ్ శెట్టి శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని గొడుగు సంజీవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి ఏమీ లేదు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న కేటీఆర్ కు ఈ ఎన్నికలతో ప్రజలకు బుద్ధి చెప్తామని తెలియజేశారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి స్వాతంత్ర అభ్యర్థిని గెలిపించండి అని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజెయ్ అభివృద్ధి చేయలేదు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండల/ నవంబర్ 17 (అక్షరం న్యూస్):** కేంద్రం లో బీజేపీ మండల ఉపాధ్యక్షులు న్యాత వినోద్ బీజేపీ పార్టీ సభ్యత్వం కు, మండల ఉపాధ్యక్ష పదవికి శుక్ర వారం రాజీనామ చేసారు. ఈ సందర్భంగా వారు వినోద్ మాట్లాడుతు గత ఆరు సంవత్సరాల నుండి బీజేపీకి క్రియ శీలకంగా పని చేసిన ఎంపి బండి సంజేయ్ గెలుపు కోసం కృషీ చేసిన ఐదు సంవత్సరాలు గడిచిన ఎంపీ బండి సంజయ్ అభివృద్ధి చేయలేదు గర్జనపల్లి గ్రామానికి గాని, మండలంలో ఏ గ్రామానికి కూడా ఒక్క లైటుగానీ, సిసి రోడ్డు గానీ వేయ లేదు అభివృద్ధి చేయక పోవడం బాధాకరం మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి చుసి బీజేపీ కి పార్టీకి రాజీనామ చేశాను. అభివృద్ధి ఎ పార్టీ చేస్తుందో యువకులూ చుసి ఆలోచించి అడుగు వేయాలని అన్నారు. విరి వెంట యువకులూ ఉన్నారు.

## ఎర్రగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 17 (అక్షరం న్యూస్):** వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు ఎర్రగడ్డ రంగంపేట పలుకు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎర్రగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు చేరికయ్యారు. వారికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చేసింది ఏమీ లేదు ఇప్పుడు దొంగ హామీలతో ఇది చేస్తాం అది చేస్తామని ప్రజలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ రైతులకు రెండు లక్షల రుణమాఫీ వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్ నాయక్ అధ్యక్షులు బొంగు తిరుపతి, సీనియర్ నాయకులు కాంతయ్య, దేశరాజు కుమార్ ,లక్ష్మణ్, రాజు ,నందగిరి శ్రీనివాస్, జలంధర్ మల్లేశం, రాములు నాయక్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బైక్ ర్యాలీ ప్రచారం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 17 (అక్షరం న్యూస్):** వీర్నపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కమటం నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవరాజు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ భారీ మెజారిటీతో గెలిపించాలని బైక్ ర్యాలీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూల సంతోష్ నాయక్, జడ్పిటిసి కళావతి సురేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచ్ దినకర్ ,ఉపసర్పంచ్ రవి, మహిళ అధ్యక్షురాలు కళా తిరుపతి నాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, గ్రామ యూత్ అధ్యక్షులు మాధవిని లక్ష్మీనారాయణ, పెడతనపల్లి శేఖర్ బోద పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు నీలం రాజేష్ బాబు, శ్రీకాంత్ రాజు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువ నేత ఇంద్రనీల్ ఇంటింటి ప్రచారం



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 17(అక్షరం న్యూస్):** కోహెడ మండల కేంద్రం, బస్వాపూర్, శనిగరం, తంగళ్ళపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు బీఆర్ఎస్ యువ నేత వొడితల ఇంద్రనీల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మార్నింగ్ వాక్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులతో ప్రతి ఇల్లు తిరుగుతూ, కార్యకర్తల్లో జోష్ ను నింపారు, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, 2023 బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను తెలుపుతూ, బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని కోరుతూ యువనేత విస్తృతంగా గ్రామాలలో పర్యటిస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్న తన తండ్రి బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ను గెలిపించాలని, ఓటును బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై వేసి సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు?. ప్రతి గ్రామంలో యువ నేతకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది.

# విజయ దుందుభి మోగించిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** జె.యన్.టి.యు.హెచ్. తాజాగా విడుదల చేసిన మొదటి సంవత్సర రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడటమే గాక యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో వెల్లంకి రాజశ్రీ 9.8 యస్.జి.పి.ఎ. మరియు యమ్.డి. ఆయేషా 9.7 మరియు సాయిదీప్తి 9.6 యస్.జి.పి.ఎ. సాధించి ఖమ్మం జిల్లాలోనే మరి ఎవరికి సాధ్యంకాని అత్యుత్తమ ర్యాంకులను యూనివర్సిటీ స్థాయిలో సొంతం చేసుకున్నారని అన్నారు. ఈ.సి.ఈ. విభాగంలో అనూహ్య 9.3. కార్తిక్ 9.0 మరియు సి.యస్.సి (ఎ.ఐ %డ% యమ్.యల్) విభాగంలో వెంకట ప్రదీప్ 9.3. స్మృతి 9.2 యస్.జి.పి.ఎ. సి.యస్.సి (డాటా సైన్స్) విభాగంలో నూనె ప్రియంవధ, సహస్వి 9.0 యస్.జి.పి.ఎ. సాధించారని తెలిపారు. గణితంలో ఉషశ్రీ, అజయ్కుమార్, రాధిక, కార్తీక్, హఫీజ్, రేణుక, రక్షిత, కావ్య లు నూటికి నూరు మార్కులు సాధించారని, అదే విధంగా ఫిజిక్స్ విభాగంలో రక్షిత, రేణుక వందకు వంద మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి విజయానికి తోడుగా వెన్నంటే ఉండి, ఎప్పటి కప్పుడు వాళ్ళ సందేహాలను నివృత్తి చేసిన అధ్యాపక బృంధాన్ని ప్రత్యేకంగా అభినిందించారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన సక్సస్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలతో పాటు ప్రత్యేక బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ కుమార్ మాట్లాడుతూ అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం వల్లనే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్య మరియు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో మరిన్ని విజయాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ చదువుతో పాటు ప్రపంచ ఆధునీకరణకు అవసరమయ్యే తమ నైపుణ్యాలను మెరుగు పరచడంలో ఎప్పుడూ ముందుండాలనీ, అందుకు అవసరమయ్యే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం. సి.ఆర్.టి మరియు విధ్య, ఉపాధి శిక్షణా కార్యక్రమాలను, నిరంతర ప్రక్రియగా తమ కళాశాలలో నేర్పించడం జరుగుతుందని అన్నారు. తమ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలన్నదే తమ అంతిమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ అమిత్ బిజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు నమ్మి ఆగం కావొద్దు..



**- మీ మధ్య ఉండే సండ్ర వెంకట వీరయ్యకు అండగా నిలవాలి..**
**- చంద్రుపట్లలో ఎంపీ నామకు , సండ్ర కు ఘన స్వాగతం..**
**- హారతులు, తిలకాలతో మహిళలు ఆదరణ..**
**- సండ్ర గెలువు ఎప్పుడో ఖాయమైంది:ఎంపీ నామ నాగేశ్వరరావు**
**- మీ వాడిని ఆశీర్వదించి, ఆదుకోండి: సండ్ర వెంకట వీరయ్య**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** కల్లూరు మండలం చంద్రుపట్లలో సత్తుపల్లి బీఆర్ ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున హారతులతో ఎదురేగి వారికి వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికి, ఆదరించారు. సండ్ర వెంకట వీరయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఎంపీ నామకు అభయం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఉత్సాహం చూస్తుంటే సండ్ర వెంకట వీరయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమైందని అన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన సండ్రను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎల్లవేళలా మీ మధ్య ఉండే సండ్రను మంచి మెజార్టీతో గెలిపించి, ఆశీర్వదించా లన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. గతంలో కరెంట్, నీళ్లకోసం ధర్నాలు చేసేవారని, కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత ఇప్పుడా పరిస్థితిని లేకుండా చేశారని అన్నారు. ఎన్నికలప్పుడు వచ్చి కనిపించి, చెప్పే మాయ మోసపు మాటలు నమ్మి, ఆగం కావొద్దని అన్నారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఇన్నేళ్లు ఏ కష్టమొచ్చినా మీ మధ్య ఉండి, పరిష్కరించానని అన్నారు. మొన్నీ మధ్య సాగర్ నీళ్లు రాక పంటలు ఎండిపోతుంటే వెంటనే సీఎం కేసీఆర్ తో మాట్లాడి, మూడు దాడులకు నీళ్లు ఇప్పించిన సంగతి తెలిసిందేనని అన్నారు. భవిష్యత్ లో అన్ని విధాలా అండగా ఉండే తనను ఆశీర్వదించి, మంచి మెజార్టీతో గెలిపించాలని సండ్ర ఓటర్లను కోరారు .కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలేపు రామారావు, కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎంపీపీ బీరవెల్లి రఘు,జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్,డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ వల్లభనేని భాస్కర్ రావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ గొల్లమ%శీ%దల ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని శ్రీనివాసరావు, పెడకంటి రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షులు జక్కంపూడి కిషోర్ , వల్లభనేని రవి,వల్లభనేని మధు, సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్, కాటంనేని రాజేశ్వర రావు,దొడ్డపునేని రవి తదితరులు పాల్గొన్నారు.



# తెగిన గాలిపటం లాంటి వాడు తుమ్మల..



**- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్):** గతంలో ఖమ్మం, పలెరులో ఓడిపోయి ఇప్పుడు మళ్లీ ఖమ్మం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తెగిన గాలి పటం లాంటి వాడని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని బావోజీ తండా గ్రామం, రాములు తండా గ్రామం, గడ్డికుంట తండా గ్రామం, మల్లేపల్లి గ్రామం, పరికలబొడు తండా గ్రామం, జింకలతండా గ్రామంలో నిర్వహించిన రోడ్ షో లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలో 17గ్రామాలుగా ఉన్న 37 పంచాయతీలు.. 20 గ్రామాల్లో గిరిజనులే సర్పంచ్ లుగా, వార్డు మెంబర్ లుగా ఉండేలా చేసిన..తండాలను మీరే పాలించుకునే విధంగా గ్రామ పంచాయతీలుగా చేసినం.కేసీఅర్ గారు ప్రతి గ్రామాల్లో రైతులకు రైతు బంధు, రైతు భీమ ను ఇస్తున్నాడు.. ఏదైన ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు భీమా ద్వారా కేవలం 7రోజుల్లో రూ.5లక్షల ప్రమాద భీమాను వారి ఇంటికే తెచ్చి ఇస్తున్నారు.ఇది మన కేసీఅర్ కి రైతుల పట్ల ప్రేమ. గతంలో ఎవరైనా ఇచ్చారా.. రైతుల గోస ఎవరైనా ట్టించుకున్నరా.. గమనించాలి.ప్రతి గ్రామల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెన్ లు వేసినం. గ్రామాల్లో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న కేసీఅర్ కావాలా.. రైతులకు ఉచిత విద్యుత్ దండగ అన్న కాంగ్రెస్ కావాలా..?కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక లో ఇవ్వలేని పెన్షన్ ఇక్కడ ఇస్తాం అంటుంది ఎలా నమ్మమంటారు.గతంలో మీరు ఇచ్చిన పెన్షన్ కేవలం రూ.200.. కానీ ఇప్పుడు కేసీఅర్ 2వేలు ఇస్తున్నారు.. మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది పెంచుతూ.. రూ.5వేలు ఇస్తారు.ఇక్కడ పేదల కోసం డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టించి ఇచ్చినం. ఇప్పుడు కొత్తగా గృహలక్ష్మి పథకం ద్వారా సొంత జాగా ఉన్న వారికి ఇల్లు కట్టుకునెందుకు రూ.3 లక్షలు మంజూరు చేసినం.ప్రతి గ్రామాల్లో హై మాస్ట్ లైట్లు, త్రాగునీరు అందిస్తున్నాం. మునుపెన్నడు అయినా ఇంత అభివృద్ధి చూసారా..ఇప్పుడు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నాడు గా.. ఏనాడైనా మీ గ్రామాలకు వచ్చాడా.. తట్టేడు మట్టి తీసాడా మా గిరిజన సోదరులు చెప్పాలిమళ్ళీ మన బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక గృహలక్ష్మి పథకం ద్వారా సొంత జాగా లేని వారికి ప్రభుత్వమే జాగా ఇచ్చి వారికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు కట్టించేందుకు కేసీఅర్ ప్రకటించారు.గతంలో ఆయన ను నమ్మి మంత్రి పదవులు ఇచ్చిన ఎన్టీఆర్ ని, చంద్రబాబు ని, కేసీఅర్ ని నిట్ట నిలువునా మోసం చేసి వెళ్ళిపోయారు. ఇక్కడ పాత మోసగాడు.. కొత్తగా కాంగ్రెస్ పార్టీ నుండి వస్తున్నాడు.. మిమ్మల్ని మోసం చేయడానికి, మీకు అబద్ధాలు చెప్పు గెలవాలని చూస్తున్నాడు.. జాగ్రత్త గా ఉండాలి.కేవలం అధికార దాహం తప్ప ప్రజల పై ఏమాత్రమైన ప్రేమ ఉంటేగా.. ఇదే నా మీ విశ్వసనీయత. ఇదే నా మీ నాయకత్వం.. ఎలాంటి వాళ్ళను నమ్మితే తదుపరి మోసం చేసేది మిమ్మలనే అని ప్రజలు ఆలోచన చేయాలి.వచ్చే ఎన్నికల్లో మన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయిన కారు గుర్తు పై మీ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 17 (అక్షరం న్యూస్):** ముఖ్య తండా గ్రామంలో సిరిసిల్ల అభ్యర్థి కేటీఆర్ మద్దతుగా గ్రామ సర్పంచ్ భారతి శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భారతి శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ. వివిధ సంక్షేమ పథకాలు వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ గిఫ్ట్ ఏ స్మైల్ రైతులకు రైతు బాంధవుడు అభివృద్ధి జరుగుతుంది అని లాభం జరుగుతుందని ప్రతి ఒక్కరికి వివరించి చెప్పారు గ్రామ ప్రజలు కూడా అనుకూలంగా స్పందించి కేటీఆర్ కు భారీ మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు భారతి బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీరాం నాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బాణావత్ రవి, గ్రామ సర్పంచ్ రామావత్ తిరుపతి ,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్, ఏఎంసి డైరెక్టర్ గుగులోతు దేవేందర్, నాయక్ ,భూక్య పీరియ , భూక్య రఘు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్పురావాలంటే హస్తం గుర్తుపై ఓటేయ్యాలి..

**- దొరలరాజ్యంకు ఫుల్‌స్టాప్ పలకాలి..**
**- అధికారంలోకి రాగానే ఎకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ ..**
**- రూరల్ ప్రచారంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 17 (అక్షరంన్యూస్)ఖమ్మం రూరల్:** రాష్ట్రంలో మార్పు రావాలంటే బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే కేసీఆర్ దొచుకొని తీనడం మొదలుపెట్టాడని అటువంటి పందికొక్కైన కేసీఆర్‌ను ఇంటికి పంపాల్సిన సమయం అసన్నమైందని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్ మండలం ఆరెకోడు, ఆరెకోడుతండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పరిపాలనకు,దోపిడీ ాలనకు,ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికలకు ఈ ఎన్నికలకు పూర్తి బిన్నంగా ఉంటాయన్నారు. మన నీళ్లు,నిధులు, నియమాకాల కోసం జరుగుతున్నాయన్నారు. ఆనాడు ఉద్యమం చేశామని చెపుతున్న ఈ ప్రబుద్ధుడు ప్రజలను విస్మరించి సంపాదనే ఎజెండాగా పెట్టుకున్నాడని విమర్శించారు. 2014 కు ముందు కేసీఆర్ ఆస్థులెంత..? ఇప్పుడు ఆస్తులు ఎంత ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంతో మంది పోరాట ఫలితంగా తెలంగాణ వస్తే ఈనాడు కేవలం ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే తెలంగాణ వచ్చిందా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని 10 ఏళ్లుగా నిరుద్యోగులు ఎదురు చూశారని కానీ నోటిఫికేషన్‌లు రద్దు, పేపర్ లీకేజీలతోనే సమయాన్ని గడిపి నిరూద్యోగులతో చలగాటం ఆడుకున్నాన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు అయితే రాలేదు కానీ కేసీఆర్ కుటుంబం లో మాత్రం ఆరు ఉద్యోగాలు సంపాదించుకున్నారని హెద్దవ చేశారు. దీనికి పులిస్టాఫ్ పెట్టే సమయం ఆసన్నమైందని, ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజా పరిపాలన కోసం హస్తం గుర్తుపై ఓటేసి మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో 14 రోజుల ముందు పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థికి బీఫామ్ ఇస్తే ఆనాడు పొత్తులో ఉన్న పార్టీలు గెలిపించాయని, గెలిచిన మూడు నెలల్లోనే ఆయన అధికార పార్టీలోకి జంప్ చేశారన్నారు. ప్రజలు ఎందుకు పార్టీ మారారు అని అడిగితే అభివృద్ధి కోసం మారిన అని చెప్పారని అభివృద్ధి మాత్రం నిల్.. దొపిడి మాత్రం ఫుల్ లాగా ఉందని ఎమ్మెల్యే పనితీరు అని విమర్శించారు.మీ గ్రామాలకు ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్ళు, దళిత బందు,కొత్త రేషన్ కార్డులు ఇచ్చారని ప్రజలను ప్రశ్నించారు. ప్రజలందరి సమస్యలు పరిష్కారం కావాలంటే హస్తం గుర్తుకు ఓటేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 17(అక్షరం న్యూస్):** శుక్రవారం ఓదెల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా ఎం సాహితీ డీఈవోగా ఎం అక్షిత ఎంఈఓ గా ఎల్ తేజస్విని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీమతి వి పద్మ విద్యార్థులలో మంచి నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు ఇలాంటి కార్యక్రమంలో అందరూ పాల్గొ పాల్గొంటే విద్యార్థులలో మంచి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు అనంతరం కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నారం ఎంపీటీసీ

**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 18 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో కన్నారం ఎంపీటీసీ చెప్యాల బుచ్చమ్మ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల చందర్ ఆధ్వర్యం లో బీఆర్ఎస్, జెఎస్ఆర్ యువసేన నుండి దాదాపు వంద మంది గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెప్యాల బుచ్చమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆమె తెలిపారు. వారితో పాటుగా మైనార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్, మాజీ సర్పంచ్ కెడిక కిష్టా రెడ్డి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ ఎల బోయిన కొమురయ్య, వార్డు సభ్యులు సయ్యద్ మైమూల బేగం, పుల్లూరి రంజిత్, ముజ్జిక మల్లయ్య, రాములు,మాచర్ల మనోజ్ కుమార్, మల్లం అజయ్, జక్కుల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

